ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 264
శుక్రవారం 09 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి..

కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు



ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని వినతి
పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన నిర్మించాలని ప్రతిపాదన
రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి బీచ్ రోడ్ ప్రాజెక్టుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి
ఏపీలోని కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రానికి వినతి పత్రం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు,

2

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది: శ్యామల

గంజాయి నిర్మూలన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీసిన శ్యామల
టీవీ షోలపై కాకుండా గంజాయిపై దృష్టి పెట్టాలని హోంమంత్రికి హితవు
రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని ఆరోపణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, రాష్ట్రంలో మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో గంజాయిని సమూలంగా నిర్మూలిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని శ్యామల అన్నారు. "హోంమంత్రి వంగలపూడి అనితకు టీవీ షోల టీఆర్పీలపై ఉన్న శ్రద్ధ గంజాయి కేసులను అరికట్టడంపై లేదు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గంజాయి లేకుండా చేస్తానన్న ఆమె సవాల్ ఏమైంది?" అని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు ఆడుతున్నది యువత భవిష్యత్తును నాశనం చేసే 'టాక్సిక్ గేమ్' అని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో గంజాయి, లిక్విడ్ గంజాయి, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల విక్రయాలు ---▶2లో

వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం

ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

- ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్షా సమావేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- వైసీపీ దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపు
- ఐటీడీపీ కమిటీలను త్వరగా నియమించాలని ఆదేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని ▶2లో



వైసీపీకి మరో షాక్.. గంటా సమక్షంలో టీడీపీలోకి 200 కుటుంబాల చేరిక

విశాఖ జిల్లా భీమిలిలో వైసీపీకి ఎదురుదెబ్బ
సీఎం చంద్రబాబు పాలన వల్లే ప్రజలు వస్తున్నారన్న గంటా
రాబోయే ఏ ఎన్నికల్లో అయినా కూటమిదే విజయమని ధీమా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

విశాఖపట్నం జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సుమారు 200 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.



సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు అండ

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

తీవ్రమైన అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని ఏడుగురికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.12.39 లక్షల చెక్కులను బుధవారం స్పీకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో 333 మందికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.2.90 కోట్ల ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర పాల్గొన్నారు.



బీసీలే మా వెన్నెముక.. వారి రిజర్వేషన్లలో రాజీ లేదు: లోకేశ్

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న లోకేశ్
రేపు సుప్రీంకోర్టు నుంచి కీలక తీర్పును ఆశిస్తున్నామని వ్యాఖ్య
స్థానిక ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉటంకిస్తూ ఈ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో లోకేశ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక. వారి ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు" అని అన్నారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.సుప్రీంకోర్టు నుంచి శుక్రవారం (రేపు) కీలక నిర్ణయం వెలువడవచ్చని ---▶2లో

గొడ్డలి పార్టీతో అభివృద్ధి కుంటుపడింది

హోం మంత్రి అనిత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 08)

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. రూ.75 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పాల్గొన్నారు. మహిళా సహాయక బృందాలకు రూ.3 కోట్ల విలువైన శ్రీనిధి రుణాలు, పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామమని చెప్పారు. 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. " గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలు భర్తీ చేసింది. రాష్ట్రంలో గంజాయిని తరిమి కొట్టాలని ఈగల్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. మహిళల భద్రతకు కృషి చేస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం" అని అనిత పిలుపునిచ్చారు.



లయన్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ నేత్ర దినం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)
ప్రపంచ నేత్ర దినం సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుండి 18 వరకు జరుగనున్న "విజన్" కార్యక్రమంలో భాగంగా గురువారం మాంటిస్సోరి హై స్కూల్ లో విద్యార్థులకు దుర్గా కంటి హాస్పిటల్ సౌజన్యంతో నేత్ర పరీక్షలు నిర్వహించారు. 850 మంది విద్యార్థులు ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సిటిజెన్ అధ్యక్షులు లయన్ మామిడాల గిరినాథ్, కార్యదర్శి కసిబిసి నాగేశ్వరరావు, మాంటిస్సోరి ప్రకాష్, డీవీ రాఘవ, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, దుర్గా కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 8)
పోషణ మాసం ముగింపులో భాగంగా మండల కేంద్రంలోని ఉలవపాడు 5 అంగన్వాడీ సెంటర్‌లో గురువారం సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ కే రమాదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భవతులు, బాలింతలు,





ఇతర తల్లులు అందరు పాల్గొన్నారు. అలాగే పిల్లలకు, అంగన్వాడీ వయసు పిల్లలకు పోషకాహారం బాగా అందుతుందని తల్లులకు వివరించారు. అందులో మెదడు అభివృద్ధి 85 నుంచి 90% అభివృద్ధి చెందుతుందని, ఎప్పుడూ వేడివేడి ఆహార పదార్థాలే పిల్లలకి అందించాలన్నారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ రమాదేవి మన అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే తాజా వేడి వేడి పోషకాహారాన్ని గురించి వివరించారు. సిడిపిఓ ఆదేశాల మేరకు సూపర్వైజర్ గా రమాదేవి మొదటి 1000 రోజులు చాలా ముఖ్యమైనవని తల్లులకు వివరించారు. చిరుధాన్యాల గురించి తల్లులకు చక్కగా వివరించారు. బాల్య వివాహాల గురించి కూడా చక్కగా వివరించారు. అంగన్వాడీ ఉత్సవం అనే కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ సేవలు లబ్ధిదారులకు అందజేస్తున్నారు. కనుక అంగన్వాడీ టీచర్ జూపూడి ప్రవీణ ని లబ్ధిదారులు ఘనంగా సన్మానించి గౌరవించారు. కార్యక్రమాన్ని తల్లులు, గర్భవతులు, బాలింతలు కార్యక్రమం జయప్రదం చేశారు. ముగింపులో భాగంగా సహాయకురాలు శేషమ్మను లబ్ధిదారులు ఘనంగా సన్మానించి గౌరవించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కబడ్డీ రెఫరీగా సాదం శ్రీనివాసరావు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 8)
హైదరాబాదు నగరంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కబడ్డీ రెఫరీగా సాదం శ్రీనివాసరావు కబడ్డీ కోచ్‌గా ఎంపికయ్యారు. ఎక్కడో మారుమూల ప్రాంతం కరేడు గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తనకు ఈ అవకాశం ఇచ్చి తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే ప్రభావతి, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ యలమంచిలి, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ అర్జున్‌రావు, ఆంధ్ర కబడ్డీ రిఫరీస్ బోర్డు చైర్మన్ బి మురళి, కన్వీనర్ పి రవీంద్ర బాబు, ప్రకాశం జిల్లా పెద్దలు గురు సమానులు ప్రెసిడెంట్ కుర్ర భాస్కరరావు, సెక్రటరీ వై పూర్ణచంద్రరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై సీనయ్య, తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకి పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి.. కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు

అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు.

ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

వైసీపీకి మరో షాక్.. గంటా సమక్షంలో టీడీపీలోకి 200 కుటుంబాల చేరిక

ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆనందపురం మండలం సొంఠ్యాం గ్రామానికి చెందిన ఈ కుటుంబాలు టీడీపీలో చేరడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు స్వచ్ఛందంగా అధికార కూటమిలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి ఈ చేరికలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కూటమిదే విజయమని గంటా ధీమా వ్యక్తం చేశారు.

ఇటీవలే భీమిలి నియోజకవర్గానికి వైసీపీ కొత్త సమన్వయకర్తగా బొత్స అనూష బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇది జరిగిన కొన్ని రోజులకే ఈ భారీ చేరికలు జరగడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని, ఇది ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇస్తున్న మద్దతును సూచిస్తోందని టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది: శ్యామల

విచ్చలవిడిగా సాగుతున్నాయని శ్యామల అన్నారు. ఇటీవల అనకాపల్లిలో రూ.3 కోట్ల విలువైన గంజాయి, అల్లూరి జిల్లాలో రూ.1.34 కోట్ల విలువైన లిక్విడ్ గంజాయి పట్టుబడటమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో పోలీసుల కారులోనే గంజాయి దొరకడం సిగ్గుచేటని విమర్శించారు. 'ఈగల్' వెబ్‌సైట్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో వేల కేసులు నమోదు చేసి, 6 లక్షల కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నారని... అలాంటప్పుడు గంజాయే లేదని ఎలా ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఆమె నిలదీశారు. ఆపరేషన్ చైతన్య, గరుడ వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయని, ప్రభుత్వం మాటలు చెప్పడం మాని చేతల్లో చూపించాలని హితవు పలికారు.

వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం: ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బీసీలే మా వెన్నెముక.. వారి రిజర్వేషన్లలో రాజీ లేదు: లోకేశ్

ఆశిస్తున్నామని, తీర్పు రాగానే అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాతే కార్పొరేషన్ చైర్మన్ల వంటి నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలకు రిజర్వేషన్ల రొటేషన్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

మార్కాపురం జెడ్పీ పీఠం పై 'సానికొమ్మ' కన్ను కనిగిరి టీడీపీ నేత విజయభాస్కర్‌రెడ్డి వ్యూహాత్మక అడుగులు


(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 8)
నూతనంగా ఏర్పాటు కానున్న మార్కాపురం జిల్లా పరిషత్ (జెడ్పీ) చైర్మన్ పీఠం పై కనిగిరి నియోజకవర్గం పీసీ పల్లి మండలానికి చెందిన టీడీపీ నేత సానికొమ్మ విజయభాస్కర్‌రెడ్డి దృష్టి సారించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా పునర్విభజన నేపథ్యంలో మార్కాపురం కొత్త జెడ్పీ ఏర్పాటయ్యే అవకాశం ఉండటంతో, తొలి చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయన రాజకీయంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.




జనరల్ రిజర్వేషన్ పై ఆశలు...మార్కాపురం జెడ్పీ చైర్మన్ పదవి ఈ సారి జనరల్ కేటగిరీకి కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారం నేపథ్యంలో విజయభాస్కర్‌రెడ్డి అనుచరుల్లో ఆశలు వ్యక్తమవుతున్నాయి. కొత్త జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గానికి గణనీయమైన రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభావం ఉందన్న అంచనాలు కూడా ఆయన ప్రయత్నాలకు అనుకూల అంశాలుగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఉగ్ర మద్దతు.. లోకేష్ దృష్టికి...కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి విజయభాస్కర్‌రెడ్డి సన్నిహిత అనుచరుడిగా కొనసాగుతున్నారని టీడీపీ వర్గాల్లో చర్చ ఉంది. ఈ నేపథ్యంలో మార్కాపురం జెడ్పీ చైర్మన్ పదవిపై ఆయన ఆసక్తి, రాజకీయ సమీకరణాలపై ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్టికి సమాచారం వెళ్లినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మంత్రి నారా లోకేష్ దృష్టికి సైతం ఈ అంశం వెళ్లినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

సముద్రపు మొక్కల నుండి మొదటి పంటకోత



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 8)
చిన్నగంజాం, పెదగంజాం ఏటుమొగ్గ నందు వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో గురువారం స్వయం సహాయక సంఘాల మహిళలు పెంచిన సముద్రపు మొక్కలు నుండి మొదటి పంటకోతను జిల్లా అధికారులు పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రభుత్వ, లబ్ధిదారుల భాగస్వామ్యంతో 10 మంది లబ్ధిదారులు అత్యుత్తమ లభాలను సాధించారన్నారు. సముద్రపు మొక్కలు పెంపకం అనేది మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపుతుందని పిడి సింగయ్య అన్నారు.





సముద్రపు మొక్కలు పెంపకంతో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 8)
సముద్రపు మొక్కలు పెంపకం అనేది మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సింగయ్య అన్నారు. గురువారం మండలం లోని పెదగంజాం ఏటుమొగ్గ నందు వెలుగు డిఆర్డి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు పెంచిన సముద్రపు మొక్కలు నుండి మొదటి పంటకోతను సైంటిస్ట్ సతీష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సింగయ్య మరియు జిల్లా అధికారులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ సతీష్ మాట్లాడుతూ సముద్రపు మొక్కలు పెంపకం 45 రోజుల క్రితం 540 కేజీల విత్తన మొక్క వేయ్యగా నేడు 1504 పంట రావటం జరగిందన్నారు. ప్రభుత్వ, లబ్ధిదారుల భాగస్వామ్యంతో ప్రభుత్వం పేట్టుబడితో పదిమంది లబ్ధిదారులు అత్యుత్తమ లభాలను సాదించారని ఎపిఎం జి పెద్ద సుబ్బారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ప్ డైరెక్టర్ వివి రావు, డిపిఎం పరమేష్, బాపట్ల డిపిఎం రవీంద్రబాబు, పెదగంజాం పంచాయతీ వివోలు, సిసి పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

తెలుగు

ప్రతి వార్త తెలుగు వైపు — తెలుగు దినపత్రిక

09.10.26 శుక్రవారం

కుల రాజకీయాలు చేయొద్దు



ఎమ్మెల్యే నాగేశ్వరరావు

నాకు కులాలు అంటగట్టేందుకు కొందరి ప్రయత్నం
అన్ని సామాజిక వర్గాలు నాకు సమానమే
అంకభూపాలపురంలో 1.48 కోట్లతో
తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

(షణ్ముఖ తెలుగు, కందుకూరు, అక్టోబర్ 8)

తన గెలుపులో అందరి కృషి ఉంది. తనకు అన్ని సామాజిక వర్గాలు సమానం. వచ్చిన ప్రతి ఒక్కరికి పనిచేసి పంపడమే తనకు తెలుసు. అలాంటి తనకు కులాల్ని అంటగట్టాలని కొందరు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. కుల రాజకీయాలు చేయొద్దని ▶4లో

రైతు కుటుంబం నుంచి పర్చూరు అభివృద్ధికి సారథిగా ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పలకరించే మనిషి



4

సామాన్యుల కష్టాలు తెలిసిన నాయకుడు
రాజకీయ హేమాహేమీలను ఓడించి..
ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎదిగారు
సీఎం చంద్రబాబుకు ప్రియ శిష్యుడు కావడంతో
పర్చూరుకు ఎన్నో అభివృద్ధి పనులు
హోం మంత్రి అనిత

పల్లెలు.. పట్టణాలు మరింత 'పవర్‌ఫుల్'



ఆర్డీఎస్ఎస్ పనులు 70 శాతం పూర్తి
జిల్లాలో మరో 7 సబ్ స్టేషన్లు
విద్యుత్ మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యం
మంత్రి గొట్టిపాటి రవికుమార్
సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన
మంత్రి గొట్టిపాటి రవికుమార్,
ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు

(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 8)

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులను విస్తరిస్తున్నామని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, విద్యుత్ స్తంభాలు, కొత్త లైన్ల ఏర్పాటు, పాత కండక్టర్ల మార్పు వంటి పనులతో పల్లెలు, పట్టణాల్లో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నంలో రూ.44.25 కోట్లతో నిర్మించిన 132/33 కేవీ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌ను గురువారం ఆయన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తపట్నం సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో వ్యవసాయం, గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ఆక్వా రంగాలకు చెందిన 22,430 మంది వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందనుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ చేపడుతున్నామని చెప్పారు.

ఆర్డీఎస్ఎస్ పనులు 70 శాతం పూర్తి

ప్రకాశం జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పనులు 70 శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని 307 ఫీడర్లకు గాను 213 ఫీడర్ల పనులు పూర్తయ్యాయని, ఇందుకోసం రూ.366 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 2,950 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, మరో 446 మంది రైతులకు త్వరలో కనెక్షన్లు అందిస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సూర్యఘర్‌లో ఏపీని నంబర్ వన్ చేస్తాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలతో అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రకాశం జిల్లాలో 26,609 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పూర్తిగా ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన సోలార్ కనెక్షన్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లలో ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించారని చెప్పారు. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.

ప్రకాశంలో మరో 7 సబ్‌స్టేషన్లు

సీపీడీసీఎల్ పరిధిలో ప్రకాశం జిల్లాలో ఇప్పటికే 11 సబ్‌స్టేషన్లు నిర్మించామని, మరో 7 నిర్మాణంలో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు పాత కండక్టర్లను మారుస్తున్నామని చెప్పారు.

'వైసీపీ నిర్లక్ష్యంతో ప్రాజెక్టులు పెండింగ్'

2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు స్థలాలు, నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు చేపట్టలేదన్నారు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి వేసిన శంకుస్థాపన రాళ్లు కూడా అలాగే ▶మిగతా4లో

గంగమ్మ జాతర ఆపడంలో తన ప్రమేయం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణం చేస్తారా

మిరియం శ్రీనివాసులు డిమాండ్



(షణ్ముఖ తెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

తనకు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఎలాంటి ఆస్తుల తగాదాలు లేవనీ, అన్నెబోయినపల్లి గ్రామ గంగమ్మ జాతర జరపటమే నా ఏకైక లక్ష్యం తప్ప మరొకటి కాదని యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు గురువారం ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ నిన్న కందుకూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కొందరు నా కులమిత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాపై వ్యక్తిగతంగా మాట్లాడిన విషయాల పై వివరణ ఇస్తూ ఈ నెల 5వ తేదీన వందలాదిమంది యాదవులు గంగమ్మ జాతర జరపాలని దాసరి మాల్యాద్రి పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని భారీ ధర్నా చేస్తే అది నా ఒక్కడి ధర్నా కాదని వేలాదిమంది యాదవుల ఆత్మగౌరవ ధర్నా అని శ్రీనివాసులు అన్నారు. ఎక్కడైనా ఒక యాదవునికి అన్యాయం జరిగితే మేము సంఘం తరపున పోరాడుతామని అంతేకానీ వారు ఏ పార్టీ అని చూడమని చెప్పారు. ఒంగోలులో జరిగిన ధర్నా గురించి తప్పో ఒప్పో చెప్పాలి తప్ప నాపై వ్యక్తిగతంగా విమర్శలు చేయించడం ఎమ్మెల్యే కి తగదన్నారు. అన్నేబోయిన పల్లె గ్రామస్తులు నా దగ్గరకు వచ్చినప్పుడు నేను నేరుగా గ్రామస్తులని తీసుకొని ఎమ్మెల్యే గారి ఇంటికి వెళ్లనని అప్పుడు నేను ఆఫీసుకు ▶4లో

పర్చూరులో రూ.74.37 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం




సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట.. అభివృద్ధికి నిరంతర కృషి
గుంటూరు ఛానల్ పొడిగింపుతో 28 వేల ఎకరాలకు సాగునీరు
పర్చూరు సభలో హోం మంత్రి అనిత
కూటమి ప్రభుత్వంతో పర్చూరులో అభివృద్ధి పరుగులు
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ తెలుగు, పర్చూరు, అక్టోబర్ 8)

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ▶4లో

నేడు ప్రకాశం జిల్లాలో సీఎం పర్యటన



4

గర్భ కండ్రిక భూ సమస్యలకు పరిష్కారం
పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి
సీఎం చంద్రబాబు హాజరు

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు
ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో
కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ
పటిష్ట బందోబస్తు నిర్వహణ పై
పోలీసు అధికారులకు దిశానిర్దేశం





(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 8)

ఈ నెల 9వ తేదీన మీ భూమి-మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల్లో పాల్గొనబోయే పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ప్రతి సెక్టార్‌కు తగినంత సంఖ్యలో సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద నిర్దిష్ట సమయానికి హాజరై ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణానికి వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, ఇతర వాహనాలు కూడా కేటాయించిన ప్రదేశాల్లో క్రమబద్ధంగా పార్కింగ్ చేయించేలా ▶4లో

పర్చూరులో రూ.74.37 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం







సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. గురువారం పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమన్నారు. దీనివల్ల సుమారు 28 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 24 గంటలూ పనిచేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. డీఎస్సీని కూడా ప్రతిపక్షం రాజకీయాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ ద్వారానే తాను ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యానని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈగల్ బృందాలను ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. తమ పిల్లలు గంజాయికి అలవాటుపడ్డారని పలువురు తల్లులు టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, బాధితులకు చికిత్స, పునరావాసం కల్పించేందుకు రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల భద్రత కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని భరోసా ఇచ్చారు.

అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో రూ.74.37 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్చూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. జల్ జీవన్ మిషన్ పనులు, గుంటూరు ఛానల్ పొడిగింపు, ఎస్సీ హాస్టల్ నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఎంతో ప్రయోజనకరమన్నారు. గతంలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు చీరాల, చిలకలూరిపేట నుంచి సిబ్బంది రావాల్సి వచ్చేదని, స్థానికంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటుతో సకాలంలో సేవలు అందే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఇందుకు సహకరిస్తున్న హోంమంత్రి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రూ.74.37 కోట్లతో అభివృద్ధి పనులు

హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే ఏలూరితో కలిసి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.59.74 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5 కోట్లతో నిర్మిస్తున్న నూతన ఎస్టీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. పర్చూరు ఇందిరా కాలనీలో రూ.3 కోట్లతో నిర్మించిన 22 సీసీ రోడ్లను ప్రారంభించారు.

అభివృద్ధి పనుల వివరాలు:

రూ.59.74 కోట్లు నియోజకవర్గవ్యాప్తంగా జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన. రూ.5 కోట్లు పర్చూరులో నిర్మాణంలో ఉన్న నూతన ఎస్టీ హాస్టల్ భవనం పరిశీలన. రూ.3 కోట్లు స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి రుణాలు, పనిముట్ల పంపిణీ. రూ.3 కోట్లు పర్చూరు ఇందిరా కాలనీలో నిర్మించిన 22 సీసీ రోడ్ల ప్రారంభోత్సవం. రూ.1.08 కోట్లు మూడు విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు శంకుస్థాపన. రూ.96 లక్షలు పర్చూరు పట్టణంలో 12 కి.మీ. మేర మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన. రూ.67 లక్షలు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. రూ.44 లక్షలు శ్రీ వెంకటేశ్వరస్వామి పాదాల రోడ్డుకు శంకుస్థాపన. రూ.35 లక్షలు వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన. రూ.12.50 లక్షలు ఫిల్టర్ బెడ్ ప్రారంభోత్సవం.

మహిళా సంఘాలకు రూ.3 కోట్ల శ్రీనిధి రుణాలు....

పర్చూరులో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.3 కోట్ల విలువైన శ్రీనిధి రుణాలు, పనిముట్లను మంత్రి అనిత, ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సందడి... అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పర్చూరు వై జంక్షన్‌లో టీడీపీ శ్రేణులు హోంమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి బాణాసంచా పేల్చి స్వాగతం తెలిపారు.

రైతు కుటుంబం నుంచి పర్చూరు అభివృద్ధికి సారథిగా ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పలకరించే మనిషి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 8)

"రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి.. సామాన్యుల కష్టాలు తెలిసిన నాయకుడు.. అన్నదమ్ములకు, ఆడబిడ్డలకు అండగా నిలిచే మనసున్న వ్యక్తి.. ప్రతి ఇంటికి కొడుకుగా, ప్రతి ఒక్కరినీ సొంత మనిషిగా భావించే నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు" అని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ప్రశంసల జల్లు కురిపించారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా ప్రజల ఆశీర్వాదంతో ఎదిగి, పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పర్చూరు అభివృద్ధి ఏలూరి సాంబశివరావు పనితీరుకు ప్రత్యేక సాక్ష్యంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

పేరు పెట్టి పలకరించే ఆప్యాయత

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలుస్తారని అనిత అన్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరినీ సొంత మనిషిలా భావిస్తారని తెలిపారు. రాజకీయ హేమాహేమీలను ఓడించి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా నిలిచిన వ్యక్తి ఏలూరి అని కొనియాడారు. "ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడిగా.. సామాన్యుల కష్టాలను అర్థం చేసుకునే వ్యక్తిగా.. అన్నదమ్ములకు, ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని హోంమంత్రి పేర్కొన్నారు.

రైతులతో ఆనందం పంచుకున్నారు

గుంటూరు ఛానల్ పొడిగింపునకు గెజిట్ నోటిఫికేషన్ రావడం పర్చూరు రైతులకు ఎంతో శుభపరిణామమని అనిత అన్నారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఆ విషయాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పంచుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం ఆయన చూపుతున్న శ్రద్ధకు ఇది నిదర్శనమన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక ముద్ర

హార్టికల్చర్ హబ్, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్, పామాయిల్ సాగు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పర్చూరు నియోజకవర్గానికి తీసుకురావడంలో ఏలూరి ప్రత్యేక చొరవ చూపుతున్నారని హోంమంత్రి తెలిపారు. వ్యవసాయం తోపాటు ఉపాధి, పరిశ్రమల రంగాలకు ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

సీఎంఆర్ఎఫ్‌లో పర్చూరుకు అగ్రస్థానం

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల కోసం పర్చూరు నియోజకవర్గానికి సుమారు రూ.22 కోట్ల మేర ఆర్థిక సాయం అందడం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అనిత తెలిపారు. పేదలు, సామాన్యుల వైద్య అవసరాలకు సాయం అందేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసించారు.

సీఎం చంద్రబాబుకు ప్రియశిష్యుడు..
అందుకే పర్చూరుకు వరాలు

"మీ ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రియశిష్యుడు. అందుకే పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సహకరిస్తున్నారు" అని హోంమంత్రి అనిత అన్నారు. ఏలూరి చొరవ, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పర్చూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాల సమస్యలపై అవగాహన, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథం ఏలూరి సాంబశివరావును ప్రజలకు మరింత చేరువ చేశాయని అనిత పేర్కొన్నారు. పర్చూరు అభివృద్ధి ప్రయాణంలో ఏలూరి సాంబశివరావు ప్రత్యేక ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు.

నేడు ప్రకాశం జిల్లాలో సీఎం పర్యటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 8)

ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామంలో మీ భూమి, మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు. ప్రత్యేకించి దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గర్భ కండ్రిక భూ సమస్యలకు సీఎం పరిష్కారం చూపనున్నారు. మొత్తం 4 మండలాల్లో 8 గ్రామాల్లో విస్తరించిన 2915 ఎకరాల భూములను వివాదాల నుంచి తొలగించి 1301 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. కొండపి మండలంలోని ఇలవర, వెన్నూరు, జరుగుమల్లి మండలంలోని పచ్చవ, వర్దినేని పాలెం, నర్సింగోలు, కె బిట్రగుంట, నాగులుప్పలపాడులోని ఓబన్నపాలెం, సింగరాయకొండలోని కాలికివాయ గ్రామాల్లో గర్భ కండ్రిక భూములకు వివాదాల నుంచి విముక్తి కల్పించనున్నారు. మొత్తంగా ఈ అక్టోబరు నెలలో 4.58 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సీఎం నిర్ణయించారు. ఉదయం అమరావతి నుంచి బయల్దేరి ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలుకు చేరుకోనున్నారు. గ్రామంలోని స్థానిక రైతులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడనున్నారు. 8 గ్రామాల్లోని రైతులకు గర్భకండ్రిక భూముల సమస్యలను పరిష్కరించి పట్టాలు ఇవ్వనున్నారు. మధ్యాహ్నం 12 గంలకు మీ భూమి-మీహక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం బహిరంగ సభకు హాజరవుతారు. గ్రామసభలో పాస్ పుస్తకాలు పంపిణీ అనంతరం పార్టీ శ్రేణులతో సీఎం సమావేశం కానున్నారు. సాయంత్రం 5.30 గంటలకు అమరావతికి చేరుకుంటారు.


కుల రాజకీయాలు చేయొద్దు




కోరుతున్నాను. లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామంలో గంగమ్మ జాతర విషయంలో తన జోక్యం ఏమీలేదు. రెండు సామాజికవర్గాల మధ్య చిన్న గొడవ ఉంది. అందరూ మాట్లాడుకుని జాతర జరుపుకోవాలని సూచించాను. కానీ వినకుండా కోర్టుకు వెళ్లారు. కానీ నేను జాతర ఆపినట్లు కొందరు మాట్లాడటం సరికాదు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం నుంచి చుండి క్రాస్ రోడ్డు వరకు నిర్మించబోయే తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ 3.0 ద్వారా ఈ రోడ్డు నిర్మించేందుకు 1.48 కోట్లు మంజూరయ్యాయి. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు గ్రామస్తులు ఈ రోడ్డు గురించి అడిగారని, అంకభూపాలపురం నుంచి చుండి స్కూల్ కు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు చెప్పారని గుర్తుచేశారు. కొత్తగా తారురోడ్డు నిర్మాణంతో అందరి కష్టాలు తొలగిపోబోతున్నాయని చెప్పారు. పల్లెపండుగ ద్వారా 3 విడతలలో నియోజకవర్గంలో సీసీ, తారు రోడ్ల నిర్మాణానికి 75 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. అందులో వలేటివారిపాలెం మండలానికి 23 కోట్లు కేటాయించామని తెలిపారు. అంకభూపాలపురం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 11 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. 6 గోకులం షెడ్లు నిర్మించామని, పంచాయతీ నిధులు ద్వారా 10 లక్షల విలువైన అభివృద్ధి పనులు ఈ రెండేళ్లలో జరిపించామని చెప్పారు. గ్రామంలో బిసి, ఎస్సీ ఎస్టీలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలిగొండ జలాలను కందుకూరు తీసుకొచ్చేందుకు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలియజేశారు. మండలంలోని అన్ని చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, ఇన్చార్జి ఎంపీడీవో రాంబాబు, పంచాయతీరాజ్ డిఇ మాలకొండయ్య, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాసులు, స్థానిక నాయకులు పెగడ శ్రీను, మోహన్, శిరిగిరి కొండారెడ్డి, చెరువుపల్లి మాల్యాద్రి, సాంబయ్య, కామినేని అశోక్, శనివారపు మాల్యాద్రి, లింగాలదిన్నె వెంకటేశ్వర్లు, వలేటి నరసింహం, వెంకటేశ్వర్లు, గుత్తా మహేశ్వరరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు.. పట్టణాలు మరింత 'పవర్‌ఫుల్'







మిగిలిపోయాయని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిన విద్యుత్ ప్రాజెక్టులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేస్తోందన్నారు. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వేల కోట్ల రూపాయలతో మౌలిక వసతులు బలోపేతం చేస్తున్నప్పటికీ ప్రజలపై అదనపు భారం మోపడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు విద్యుత్ ఛార్జీలు పెంచలేదని పేర్కొన్నారు.

290 మిలియన్ యూనిట్లకు పెరిగిన డిమాండ్

రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. గతంలో 265 మిలియన్ యూనిట్లుగా ఉన్న రోజువారీ అవసరం ప్రస్తుతం 290 మిలియన్ యూనిట్లకు చేరిందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా జెన్‌కో ద్వారా ఉత్పత్తిని పెంచడంతో పాటు అవసరమైన విద్యుత్‌ను ఇతర మార్గాల్లో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. డిమాండ్ ఎంత పెరిగినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

ఒంగోలులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డ్రోన్ టెక్నాలజీలో నైపుణ్య శిక్షణతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వేదికగా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. సభా వేదిక, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎండి పుల్లారెడ్డి, డైరెక్టర్లు జే వెంకటేశ్వర్లు రాజగోపాల్ నాయుడు ఏకేవీ భాస్కర్ రమణ మూర్తి ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ కట్టా వెంకటేశ్వర్లు, ఈ ఈ మాకినేని హరిబాబు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా జిల్లాల యంత్రాంగం సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, జెడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు మమ్మురం చేసామన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి సామాగ్రి వచ్చిందని, జిల్లాస్థాయిలో అవసరమైన సామగ్రిని సమకూర్చుకునేందుకు టెండర్లను పిలిచామని చెప్పారు. ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ కూడా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.

నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 8)

చిన్నగంజాం మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌ని శుక్రవారం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి నక్కల వీరరాఘవులు అధ్వర్యంలో మండల తెలుగు యువత స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి, ప్రజలకు రక్షణ కల్పించాలని వారు కోరారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
5 | 09.10.26 శుక్రవారం

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు







చూడాలని తెలిపారు. ప్రజలు మరియు కార్యకర్తల ప్రవేశ, నిష్క్రమణను క్రమబద్ధంగా నిర్వహించాలని, సెక్టార్ ఇన్‌చార్జ్ అధికారులు తమ పరిధిలోని సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట రోప్ పార్టీలు, రూప్ టాప్, స్పెషల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతం నుంచి రచ్చబండ, ప్రజావేదిక, అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం వరకు ముఖ్యమంత్రి పర్యటన ప్రారంభం నుంచి ముగిసే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. అనంతరం నర్సింగోలు వద్ద ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం నుండి రచ్చబండ కార్యక్రమం, ప్రజావేదిక, కాన్వాయ్ ట్రయల్ రన్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు ముఖ్యమంత్రి పర్యటన భద్రత కోసం జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో ముగ్గురు అదనపు ఎస్పీలు, 6 మంది డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో కలిపి సుమారు 1200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ ను మోహరించి పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

వైద్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 8)

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపిజిఇఏ జిల్లా అధ్యక్షుడు జివివి రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బాపట్లలో వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు ఏపిజిఇఏ జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జివివి రాఘవరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఉద్యోగులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, 100 శాతం గ్రాస్ జీతాన్ని పునరుద్ధరించడం, పారామెడికల్ క్యాడర్లకు అవసరమైన నియామక నోటిఫికేషన్లు విడుదల చేయడం వంటి అంశాల పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఎపిజిఇఏ తరఫున విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జివివి రాఘవరెడ్డి, జి రవికుమార్ (సెక్రటరీ), మారుతి ప్రసాద్ (అసోసియేట్ ప్రెసిడెంట్), రాంబాబు, రవిచంద్ర, శ్రీనివాస్, తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సోలార్ శక్తి ప్రతిబింబించాలి ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 8)

ప్రతి ఇంటా సోలార్ శక్తి ప్రతిబింబించేలా ప్రజలు మక్కువ చూపాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. గురువారం స్థానిక వడ్డె ఓబన్న విగ్రహం వద్ద విద్యుత్ శాఖ నిర్వహించిన పీఎం సూర్య ఘర్ సేవా సేతు అభియాన్ పథకం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సౌర ఎనర్జి అధిక వాడకం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు అని, సోలార్ ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున సబ్సిడీలను ప్రకటించి, ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లకు 100% సబ్సిడీపై సోలార్ ప్యానల్ ను అందజేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సోలార్ పై ప్రజలకు అవగాహన, గ్రీన్ ఇండియాకు సపోర్ట్ చేస్తూ కార్డుబోర్డు వద్ద ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నాగ సురేంద్ర కుమార్, ఏఈలు కోటేశ్వరరావు, శ్రీశైలం, జెస్సి జైకర్, సీతారాములు, కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యెసుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, అసంతరాములు, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్, మున్నా రాంబాబు, పోలా సత్యం, లాల్ కిషన్, కల్యాణి సోలార్ సిఈవో లీలా ప్రసాద్, చంటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన త్రిపురాంతకం తహసిల్దార్ వాసుదేవరావు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 8)

త్రిపురాంతకం మండల తాహసిల్దార్ వాసుదేవరావు తనలో మానవత్వం ఉందని చాటుకున్నారు. కృష్ణాజిల్లా ఘంటసాల మండల మాజీ ఎంపీపీ భవానీ దంపతులు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనాన్ని పూర్తి చేసుకొని విజయవాడ బయల్దేరారు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి సమీపంలో భవానీ భర్త నిద్రమత్తులో ఉండటంతో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. దీంతో దంపతులు ఇద్దరికి గాయాలు అయి స్పృహ కోల్పోయారు. అటుగా వెళ్తున్న తహసిల్దార్ వాసుదేవరావు గమనించి కారులో ఇరుక్కుపోయి ఇబ్బంది పడుతున్న వారిని సిబ్బంది సహాయంతో బయటకు తీసి, వారిని తన కారులో త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వారికి ప్రథమ చికిత్స చేయించి వారి బంధువులకు సమాచారం అందించారు. క్షతగాత్రులు తమని కాపాడినందుకు తహశీల్దార్ వాసుదేవరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా సాధికారత, మహిళలకు సంబంధించిన చట్టాల పై అవగాహన ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

మహిళా సాధికారతతో పాటు మహిళలకు సంబంధించిన చట్టాలు, ముఖ్యంగా సెక్షన్ 498-ఏకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి చర్చి సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ సత్యానంద్ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం చర్చి సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి మహిళా సాధికారత, మహిళల హక్కులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని, అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు సి. హెచ్. రాజ్యలక్ష్మి, పి. లలిత పూర్ణిమ, జి. దీనా, కె శ్యాంబాబు, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ తిరుమలరావు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి పల్లవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సి హెచ్ రామకృష్ణ, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు కోమలవల్లి, వి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు, అంగన్వాడీ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహిళలకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించడం ద్వారా మహిళా సాధికారతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.





గంగమ్మ జాతర ఆపడంలో తన ప్రమేయం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణం చేస్తారా



వస్తున్నాను వెళ్ళండి అనగా ఆఫీసులో కలిసి జాతర గురించి చెప్పగా ఆచారాలు ఎక్కడ ఉన్నాయి జరగటానికి వీల్లేదు అని హేళనగా కనీస గౌరవం లేకుండా మాట్లాడటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మేము అడుగుతున్నది గంగమ్మ జాతర గురించి మరియు మాల్యాద్రి పై పెట్టిన అక్రమ కేసు గురించి తప్ప ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి గురించి గానీ పదవుల కేటాయించిన విషయంలో కానీ ఎమ్మెల్యే గురించి వ్యక్తిగతంగా కానీ మేము ఎక్కడ ఎప్పుడు మాట్లాడలేదని మాట్లాడవలసిన అవసరం కూడా లేదని యాదవులకు జరిగిన అన్యాయం పై మాత్రమే తప్ప వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని శ్రీనివాస్ అన్నారు. మేము ఏనాడు కూడా కులాల మధ్య చిచ్చు పెట్టలేదని యాదవ కుల ఆత్మగౌరవం కోసమే మాట్లాడుతాము తప్ప మరొకటి కాదు అని అన్నారు. తను చేసిన తప్పును సమర్థించుకుంటూ యాదవుల మధ్య వైసీపీ యాదవులు, టీడీపీ యాదవులు అని విభేదాలు, గొడవలు సృష్టించాలని ప్రయత్నం చేయటం మంచి పద్ధతి కాదని అన్నారు. మాకు ఏపార్టీ అయినా సమానమే అని ఎవరు మంచి చేస్తే వారికి సపోర్ట్ చేస్తామని, గత ప్రభుత్వం లో ఒంగోలు కలెక్టరేట్ వద్ద వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరకం గా మేము చేసినన్ని కార్యక్రమాలు టీడీపీ వారు కూడా చేయలేదని, ఏ పార్టీ వారైనా యాదవులకు అన్యాయం జరిగితే మేము వారి తరపున పోరాటం చేస్తామని తెలిపారు. నేను అన్నెబోయినపల్లె గ్రామస్తులను తీసుకుని ఎమ్మెల్యే గారిని కలిసింది నిజం కాదా? ఎమ్మెల్యే మమ్మల్ని హేళనగా మాట్లాడింది నిజం కదా? మేము ఎమ్మెల్యే ని కలవలేదని నిన్న ప్రెస్ మీట్ పెట్టిన నా కుల సోదరులు కానీ, ఎమ్మెల్యే గానీ ప్రమాణం చేయగలరా అని మిరియం శ్రీనివాసులు ప్రశ్నించారు. నా మీద కావాలంటే మీ పార్టీ లోని మీ కమ్మ కులస్తులతో మాట్లాడించవచ్చు కదా, మా కులం వారితోనే మాట్లాడించి మాకు మాకు విభేదాలు సృష్టించాలని ఈ కుటిల ప్రయత్నాలు మానుకోవాలని ఇంటూరికి హితవు పలికారు. నిన్న మాట్లాడిన యాదవ సోదరులందరూ మీకు పార్టీలో పదవులు వచ్చినందుకు సంతోషమని వీలైతే నలుగురికి సహాయం చేయండి అంతే కానీ దయచేసి కులాన్ని పార్టీల వారీగా విభజించవద్దని చెప్పారు.ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దూళ్ల అప్పారావు, అమ్మనబోయిన మాధవ, అన్నెబోయినపల్లె గ్రామ యాదవులు పాల్గొన్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నాయకత్వం.. ప్రజల మధ్యే.. అభివృద్ధి బాటలో ఏలూరి

నియోజకవర్గ అభివృద్ధి పై నిరంతర దృష్టి కార్యకర్తల కష్టంతోనే ఈ స్థాయికి.. స్థానిక ఎన్నికల్లోనూ టీడీపీ జెండా ఎగరాలి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 8)

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు వంటి నాయకుడు దొరకడం పర్చూరు ప్రజల అదృష్టమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఎప్పుడూ నియోజకవర్గంలోనే....

ఎమ్మెల్యే ఏలూరి ఎప్పుడు చూసినా నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపనతో పనిచేస్తున్నారని మంత్రి జనార్దన్ రెడ్డి కొనియాడారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయనదన్నారు. ప్రజలు, కార్యకర్తలు ఏ సమయంలో ఫోన్ చేసినా స్పందించే నాయకులు అరుదుగా ఉంటారని పేర్కొన్నారు.

అభివృద్ధిపై నిరంతర చర్చ...

తాను విజయవాడలో ఉన్నా, ఎక్కడ ఉన్నా ఏలూరి వారానికి ఒకసారైనా తనను కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చిస్తుంటారని బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన పనులపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూ, నిధుల మంజూరుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా పర్చూరు నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

కార్యకర్తల కష్టంతోనే విజయం...

టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొని పనిచేశారని మంత్రి అన్నారు. కార్యకర్తల శ్రమతోనే తామంతా ఈ స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఘన విజయం సాధించాలి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని మండలాల్లో టీడీపీ ఘన విజయం సాధించేలా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



రైతులు ఉద్యానవన పంటలను సాగు చేయండి

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 8)
మన ప్రాంత రైతులు సాంప్రదాయ పంటలు మాని ఉద్యానవన పంటలను సాగు చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. మార్కాపురం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన కిసాన్ మేళా 2026, రైతులు–శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సేంద్రీయ ఎరువుల వినియోగానికి సంబంధించిన స్టాల్స్‌ను రైతులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులను రైతులకు చేరవేయడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ, మార్కాపురం, ప్రకాశం జిల్లాల పరిధిని కలుపుతూ రూ.1 లక్ష కోట్ల భారీ పెట్టుబడితో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ప్రాజెక్టును మదనపల్లెలో అధికారికంగా ప్రారంభించిందన్నారు. ఈ విస్తృత ప్రణాళికలో భాగంగానే మార్కాపురంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మార్కాపురం ప్రాంతాన్ని ఉద్యానవన పంటల హబ్‌గా తీర్చిదిద్ది, ఇక్కడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామీలైన మార్కాపురం జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల పూర్తి చేసామన్నారు. ఇవ్వని హామీలైన ఈ మార్కాపురం జిల్లా ప్రాంతానికి హార్టికల్చర్ హబ్, ఇంటింటికి పైపులైన్, త్రాగునీరు వచ్చే సంవత్సరంలోపు పూర్తి చేసి ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామన్నారు. దీని మీద ప్రజల్లో చర్చ జరగాలని, ప్రతి ఒక్క రైతు తమ తోటి రైతులకు హబ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు వివరించాలని పనిచేసే వారిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా పత్తి, మిరప వంటి సాధారణ పంటలతో పోలిస్తే తక్కువ నీటితో ఎక్కువ లాభాలను ఇచ్చే పండ్లు (మామిడి, అరటి, దానిమ్మ), కూరగాయల సాగు పై రైతులలో మార్పు తీసుకురావడం, ఉద్యానవన పంటలకు అవసరమైన డ్రిప్ సిస్టమ్స్, స్ప్రింక్లర్లు, పాలీహౌస్ సాగు విధానాల పై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు, రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా హక్కుల గొంతుక డాక్టర్ బాల గోపాల్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)
మానవ హక్కుల నాయకుడు ప్రముఖ మేధావి డాక్టర్ బాలగోపాల్ 16వ వర్ధంతి, ప్రజల ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ఎన్ శంకరన్న వర్ధంతి కార్యక్రమం గురువారం ఒంగోలులోనే మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రజా హక్కుల నేత మేధావి డాక్టర్ బాలగోపాల్ తన జీవితాంతం ప్రజల హక్కుల కోసం ప్రజలపై నిర్బంధానికి అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని ఆయన అన్నారు. ఎస్ ఆర్ ఎన్ శంకరన్ పేద ప్రజల ఐఏఎస్ అధికారిగా పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన యోధుడని అన్నారు వారి స్ఫూర్తితో నేటి అధికారులు ప్రజల వైపు నిలబడాలని ఆయన కోరారు. మన కాలం పత్రిక ఎడిటర్ కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ నకిలీ ఎన్కౌంటర్స్, లాకప్ మరణాలు,



ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధకాండ కు వ్యతిరేకంగా, ఆదివాసి దళిత హక్కులు భూ నిర్వాసితులు పర్యావరణ విధ్వంసం కార్మిక హక్కులు, నీటి వనరులు మత విధ్వంసం అనేక సమస్యలపై గోంతెత్తి ఎలిగిత్తి సాటిన మేధావి డాక్టర్ బాలగోపాల్ అని అన్నారు. ఆయనపై ప్రభుత్వం ఎన్ని చిత్రహింసలు పెట్టిన హత్య ప్రయత్నం చేసిన తలవగక సమస్త వ్యవస్థీకృత ఆదిపత్యాలను మానవ హక్కుల కోణంలో ఆచరణాత్మకంగా ఎలిగెత్తి సాటిన తాత్వికుడు డాక్టర్ బాలగోపాల్ అని అన్నారు అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరాడాడని అన్నారు. కాశ్మీర్ సమస్య, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధ్వంసక చర్యలు, గుజరాత్ మారణ హోమం లాంటి అనేక సమస్యలపై నిరంతరం పోరాడిన వీరుడని అన్నారు. మానవ హక్కుల గొంతుక డాక్టర్ బాలగోపాల్ . వారి స్ఫూర్తితో ముందుకు సాగడమే వారికి ఘనమైన నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కె పేరయ్య, ఏపీసిఎల్పి జిల్లా నాయకురాలు నల్లూరి క్రాంతి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఏఐబిఎస్పి రాష్ట్ర నాయకులు వెంకటస్వామి, ధరణికోట లక్ష్మీనారాయణ, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, సీనియర్ కమ్యూనిస్టు లింగా వెంకటేశ్వర్లు, బీసీ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తానావు, కలల దండోరా పత్రిక ఎడిటర్ బాబు, ప్రజాస్వామ్యక వాదులు ఆవుల సుబ్రమణ్యం, తోరటిఆనంద్ సర్పంచుల సంఘం మాజీ నాయకులు వీరభద్రాచారి, మిరియం అంజిబాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం.. సీఎంఆర్ఎఫ్

హోం మంత్రి వంగలపూడి అనిత

రెండేళ్లలో పర్చూరుకు రూ.22 కోట్ల సాయం..

ఒక్కరోజే రూ.75 లక్షల చెక్కుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, అక్టోబర్ 8)
పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆపన్నహస్తంగా నిలుస్తోందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఒకే రోజు ఇద్దరు మంత్రులతో అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఏలూరి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఒక మంత్రితో కార్యక్రమం నిర్వహించడానికే ఎంతో సమయం పడుతుందని, అలాంటిది ఒకే రోజు ఇద్దరు మంత్రులను తీసుకొచ్చి కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా: వైద్యం కోసం భారీగా ఖర్చు చేయాల్సి వచ్చిన పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. గురువారం ఒక్కరోజే సుమారు రూ.75 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లలో పర్చూరు నియోజకవర్గానికి సుమారు రూ.22 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందినట్లు వెల్లడించారు. 'ఎక్కడ వైద్యం చేయించుకున్నా.. ఎంత ఖర్చయినా.. మా ఎమ్మెల్యే ఉన్నారు.. మా సీఎం ఉన్నారు.. ప్రభుత్వం ఆదుకుంటుంది' అనే భరోసా ప్రజల్లో కల్పిస్తున్నారని అన్నారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆయన సిబ్బందిని మంత్రి అభినందించారు. అభివృద్ధికి అండగా ప్రభుత్వం: పర్చూరు అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి అడిగిన ప్రతి అంశానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అనిత హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ తదితర స్థానాల్లో టీడీపీ అభ్యర్థులే విజయం సాధించేలా కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.







మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ కాంట్రాక్టర్ రాజులపల్లె సుబ్బారెడ్డి భేటీ

వచ్చే ఎన్నికల్లో బద్వేల్ పై పసుపు జెండా ఎగురవేయడమే లక్ష్యం

టిడిపి సీనియర్ నేత గాజులపల్లె సుబ్బారెడ్డి స్పష్టం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 8)
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర విద్యా, సమాచార సాంకేతిక శాఖల మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను బద్వేల్ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ గాజులపల్లె సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలోని పలు కీలక స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్‌తో గాజులపల్లె సుబ్బారెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

బద్వేల్‌లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పసుపు జెండానే...

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బద్వేల్ నియోజకవర్గంలో జరగబోయే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని సుబ్బారెడ్డి తెలిపారు. వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలికిన ప్రజలు, ఈసారి బద్వేల్‌లో టిడిపి జెండాను ఎగురవేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను సమాయత్తం చేసి పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ భేటీ పై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, బద్వేల్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని స్పష్టం చేశారు.

తిమ్మనపాలెం గ్రామస్తులకు మంత్రి గొట్టిపాటి అభయం

ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశం





(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, అక్టోబర్ 8)
తిమ్మనపాలెం గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లా కొరిశపాడు మండలం తిమ్మనపాలెం వద్ద జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా చేపడుతున్న సర్వీస్ రోడ్డు పనులను గురువారంనాడు మంత్రి గొట్టిపాటి పరిశీలించారు. సర్వీస్ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో వర్షపు నీరు, మురుగు నీరు వెళ్లేందుకు మార్గం లేక ఇళ్లలోకి నీరు చేరుతున్న సమస్యను గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. గ్రామంలోకి నీరు చేరకుండా, వర్షపు నీరు, మురుగునీరు బయటకు వెళ్లేందుకు అవసరమైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణ పనుల వల్ల గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై తిమ్మనపాలెం గ్రామస్తులు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బద్వేల్ స్థానిక ఎన్నికల పై మంత్రి నారా లోకేష్‌తో గంగసాని వేణుగోపాల్‌రెడ్డి సుదీర్ఘ చర్చలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 8) మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను గురువారం బద్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ టిడిపి సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ గంగసాని వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, పార్టీ బలోపేతం, నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై మంత్రి లోకేష్‌తో వేణుగోపాల్ రెడ్డి లోతుగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షేత్రస్థాయి వ్యూహాలపై మంత్రి పలు సూచనలు చేశారు.

పార్టీ కోసం పుష్కర కాలంగా నిరంతర శ్రమ...

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయం నుంచి, గడిచిన పలు సంవత్సరాలుగా గంగసాని వేణుగోపాల్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం అధిష్ఠానం పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తన భుజాన వేసుకుని,బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ జెండాను రెపరెపలాడించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి నిరుపమానమైనదని పార్టీ శ్రేణులు కొనియాడతాయి. ఎంతో కాలంగా పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు రాబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

బలిజ చైతన్య ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, కడప, అక్టోబర్ 8) ఈ నెల 25న బలిజకుల సంక్షేమ అభివృద్ధి రాజకీయ చైతన్యం బలిజ చైతన్య సదస్సును కడపలో ఈనెల 25న నిర్వహిస్తున్న తరుణంలో అందుకు సంబంధించి ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ గురువారం కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, సమతం రాము, విజయ్ నంద్యాలకు చెందిన గిరి మహేష్, తదితరులు మైదుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రాను ఆయన స్వగృహంలో కలిసి బలిజ చైతన్య సదస్సు ఆహ్వాన పత్రాలను అందజేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బలిజకుల సంక్షేమం అభివృద్ధి, రాజకీయ చైతన్యంపై కడపలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యల కులస్తుల తరలిరావాలని రావాలని వారు కోరారు.

మార్కాపురం డిఆర్ఓని కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 1) మార్కాపురం జిల్లా రెవిన్యూ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీదేవిని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు.

రైతు కుటుంబం నుంచి.. పర్చూరు అభివృద్ధికి సారథిగా ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పలకరించే మనిషి

సామాన్యుల కష్టాలు తెలిసిన నాయకుడు రాజకీయ హేమాహేమీలను ఓడించి.. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎదిగారు సీఎం చంద్రబాబుకు ప్రియశిష్యుడు కావడంతో పర్చూరుకు ఎన్నో అభివృద్ధి పనులు హోం మంత్రి అనిత



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 8)

"రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి.. సామాన్యుల కష్టాలు తెలిసిన నాయకుడు.. అన్నదమ్ములకు, ఆడబిడ్డలకు అండగా నిలిచే మనసున్న వ్యక్తి.. ప్రతి ఇంటికి కొడుకుగా, ప్రతి ఒక్కరినీ సొంత మనిషిగా భావించే నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు" అని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ప్రశంసల జల్లు కురిపించారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా ప్రజల ఆశీర్వాదంతో ఎదిగి, పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పర్చూరు అభివృద్ధి ఏలూరి సాంబశివరావు పనితీరుకు ప్రత్యేక సాక్ష్యంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

పేరు పెట్టి పలకరించే ఆప్యాయత..

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలుస్తారని అనిత అన్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరినీ సొంత మనిషిలా భావిస్తారని తెలిపారు. రాజకీయ హేమాహేమీలను ఓడించి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా నిలిచిన వ్యక్తి ఏలూరి అని కొనియాడారు. "ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడిగా.. సామాన్యుల కష్టాలను అర్థం చేసుకునే వ్యక్తిగా.. అన్నదమ్ములకు, ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని హోంమంత్రి పేర్కొన్నారు.

రైతులతో ఆనందం పంచుకున్నారు...

గుంటూరు ఛానల్ పొడిగింపునకు గెజిట్ నోటిఫికేషన్ రావడం పర్చూరు రైతులకు ఎంతో శుభపరిణామమని అనిత అన్నారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఆ విషయాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పంచుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం ఆయన చూపుతున్న శ్రద్ధకు ఇది నిదర్శనమన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక ముద్ర...

హార్టికల్చర్ హబ్, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్, పామాయిల్ సాగు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పర్చూరు నియోజకవర్గానికి తీసుకురావడంలో ఏలూరి ప్రత్యేక చొరవ చూపుతున్నారని హోంమంత్రి తెలిపారు. వ్యవసాయంతోపాటు ఉపాధి, పరిశ్రమల రంగాలకు ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

సీఎంఆర్ఎఫ్‌లో పర్చూరుకు అగ్రస్థానం....

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల కోసం పర్చూరు నియోజకవర్గానికి సుమారు రూ.22 కోట్ల మేర ఆర్థిక సాయం అందడం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అనిత తెలిపారు. పేదలు, సామాన్యుల వైద్య అవసరాలకు సాయం అందేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసించారు.

సీఎం చంద్రబాబుకు ప్రియశిష్యుడు.. అందుకే పర్చూరుకు వరాలు

"మీ ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రియశిష్యుడు. అందుకే పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సహకరిస్తున్నారు" అని హోంమంత్రి అనిత అన్నారు. ఏలూరి చొరవ, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పర్చూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాల సమస్యలపై అవగాహన, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథం ఏలూరి సాంబశివరావును ప్రజలకు మరింత చేరువ చేశాయని అనిత పేర్కొన్నారు. పర్చూరు అభివృద్ధి ప్రయాణంలో ఏలూరి సాంబశివరావు ప్రత్యేక ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు.

మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను

అమలు చేయకుండా మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం

- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి
- ఎస్సీ, ఎస్టీ, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్‌ల రుణాల మంజూరుకు నిధులు విడుదల చేయాలి
- అంబానీ, ఆదానిలకు లక్షలాది ఎకరాలు రూపాయికి ఇస్తున్న అమరావతి చంద్రబాబు ప్రభుత్వం
- అంటరాని కులాలకు స్మశాన స్థలాలు కేటాయించాలి

ఒ దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8) తెలుగుదేశం మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మూడో ఏడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసగిస్తున్నాడని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. గురువారం దళితులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాదనపై ఆయన కార్యాలయంలో నీలం నాగేంద్రరావు మాట్లాడారు. 2024 ఎన్నికల అప్పుడు కూటమి పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ మూడో ఏడులో కూడా ముందడుగు వేయలేదన్నారు. అలాగే డీఎస్సీ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ తమ పార్టీ కార్యకర్తలకు అర్హత లేకపోయినా స్పోర్ట్స్ కోట పేరట ఉద్యోగాలు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులకు మాత్రం నోటిఫికేషన్ ఇవ్వకుండా దగా చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండాఊజ, వా వర్గీకరణ చేసి తాంబూలాలు ఇచ్చాం,తన్నుకు సావుండంటూ ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాల రోస్టర్ ను వంద శాతం నుండి 200 శాతానికి పెంచి మోడీ అమిత్ షా కనుసన్నల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ఎస్సీ ఎస్టీల నోర్లు కొడుతున్నారు. అలాగే గత ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి కనీసం ఆ పథకాలపై సమీక్ష కూడా చేయలేదన్నారు. మొదట ఏడు ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్ విడుదల చేసి బాహుబలి సెట్టింగులు వేసి తెలుగుదేశం మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ఫోటోలు దిగారే కానీ రుణాలు విడుదల చేయలేదన్నారు. రెండవ సంవత్సరం బడ్జెట్ విడుదల చేసి రుణాలు బ్యాంక్ అకౌంట్లో వేస్తున్నామని చెప్పి మంత్రులు కార్పొరేషన్ల చైర్మన్లు ఎస్సీ ఎస్టీ బీసీల చెవుల్లో చంద్రబాబు పూలు పెట్టారన్నారు. అలాగే పరిశ్రమల అభివృద్ధి పేరట అంబానీ ఆదానీలకు లక్షలాది ఎకరాలు 99 పైసలకే ఇస్తున్న అమరావతి చంద్రబాబు ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్ళు అవుతున్న స్మశాన స్థలాలు మాత్రం ఇవ్వటం లేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు స్మశాన స్థలాల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ స్థలాలు లేని చోట వ్యవసాయ భూములు మార్కెట్ రేట్ ప్రకారం కొని ఇవ్వాలని జీవోలు ఇచ్చి కూడా చంద్రబాబు ప్రభుత్వం దళితులకు స్మశాన భూములు ఇవ్వడం లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో,ఎయిర్పోర్టు, పోర్ట్ ల పేరుతో నే కాక లక్షలాది ఎకరాలు భూతర్పణ ఆదాని అంబానీలకు చేస్తున్న ప్రభుత్వం దళితులకు స్మశాన వాటికలు కేటాయింపులో కూడా కుల వివక్ష అంటరానితనం పాటిస్తుందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల ఆర్థిక అభివృద్ధిపై అణిచివేత కొనసాగిస్తూ ఎస్సి, ఎస్టీ బీసీలకు సబ్సిడీ రుణాలకు చాప చుట్టిందన్నారు. యోగ డే పేరుతో మోడీ పుట్టినరోజు పేరుతో దించ డాన్స్ పేరుతో వేలకోట్ల రూపాయలు ప్రజల పన్నులను దుర్వినియోగం చేసి అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను మరింత అప్పుల్లోకి కూటమి ప్రభుత్వం తీసుకొని వెళ్ళింది అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి, సంక్షేమ నిరోధక కుటమి ప్రభుత్వశీ ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య,మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పట్రా బంగారం, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం, దేవరపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే







(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, అక్టోబర్ 8) వలేటివారిపాలెం మండలం పోకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూములు, వంటగది, పాఠశాల ఆవరణను పరిశీలించారు. విద్యా బోధన, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 8) స్థానిక సంస్థల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా జిల్లాల యంత్రాంగం సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, జెడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు మమ్మురం చేసామన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి సామాగ్రి వచ్చిందని, జిల్లాస్థాయిలో అవసరమైన సామగ్రిని సమకూర్చుకునేందుకు టెండర్లను పిలిచామని చెప్పారు. ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ కూడా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

పేదలకు కొండంత అండగా కూటమి ప్రభుత్వం

పేదల అత్యవసర వైద్యానికి
135 మందికి రూ.67.28 లక్షల చెక్కులు
రెండేళ్లలో రూ.22.20 కోట్లు..
చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు






(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 8)

పేద, మధ్యతరగతి కుటుంబాల అత్యవసర వైద్య ఖర్చుల్లో అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం పెద్దకొడుకు పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గత రెండేళ్లలో పర్చూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.22.20 కోట్లకు పైగా సాయం అందించినట్లు తెలిపారు. పర్చూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ భారీగా వైద్య ఖర్చులు చేసిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద కుటుంబాలను పెద్దకొడుకులా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 135 మంది లబ్ధిదారులకు రూ.67.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఏలూరి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మంత్రులకు ఘన స్వాగతం: పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితకు ఎమ్మెల్యే ఏలూరి స్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు మంత్రులకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు, పార్టీ శ్రేణులు అండగా నిలవాలని కోరారు. మంత్రులకు ప్రజలు ఘనంగా ఆశీర్వాదాలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛ భారత్ ఆర్ట్ పోటీల్లో వోనిపెంట గురుకుల విద్యార్థుల సత్తా

14 గోల్డ్ మెడల్స్, 2 ట్రోఫీలు కైవసం



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 8)

ఆల్ ఇండియా స్వచ్ఛ భారత్ ఆర్ట్ కాంపిటీషన్స్‌లో కడప జిల్లా వోనిపెంటలోని మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. కలరింగ్, పెయింటింగ్, ఎస్సే రైటింగ్, హ్యాండ్ రైటింగ్ తదితర విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి 14 గోల్డ్ మెడల్స్‌తో పాటు 2 ట్రోఫీలు సాధించారు. వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో అత్యధిక సంఖ్యలో గోల్డ్ మెడల్స్, ట్రోఫీలు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి నిర్మల విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేలా నిరంతరం ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థుల ఘన విజయంపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు.

స్వచ్ఛ కందుకూరుకు అందరూ సహకరించాలి

కందుకూరు మున్సిపాలిటీకి కొత్తగా కేటాయించిన
8 ఈ ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం
రూ.9 కోట్లతో డంపింగ్ యార్డును అభివృద్ధి చేస్తున్నాం







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 8)

స్వచ్ఛ కందుకూరు సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి కొత్తగా 8 ఈ ఆటోలను రాష్ట్ర ప్రభుత్వం అందించగా మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఆయన వాటిని ప్రారంభించారు. స్వచ్ఛతకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారాన్ని స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రకు కేటాయించి స్వచ్ఛత ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది అని అన్నారు. ప్రతిఇంట్లో తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి అందజేయాలి. మున్సిపల్ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వచ్ఛతలో కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం. త్వరలోనే దూబగుంట వద్దనున్న సెగ్రిగేషన్ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇళ్లకు వచ్చే ఈ ఈ ఆటోల వాహనాల్లోనే తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కందుకూరు మున్సిపాలిటీకి కొత్తగా 8 ఈ ఆటోలు కేటాయించారని, పర్యావరణానికి హాని చేయని బ్యాటరీ వాహనాల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కే.అనూష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీను, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, రూబీ, దామా రాంబాబు, చుండూరి శ్రీను, ఘట్టమనేని సుబ్బారావు, రాయపాటి శ్రీను, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో ఘనంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

విజయదశమి వేడుకలకు ప్రత్యేక కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 8)

మైదుకూరు పట్టణంలో నిర్వహించనున్న దసరా నవరాత్రి మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా మండలి, మండల కమిటీ, ఆవోపా, దసరా ఉత్సవ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వాసవి మాత ఆశీస్సులతో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ముందుగా అమ్మవారి గర్భగుడిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆర్యవైశ్య సభ ప్రతినిధులు, ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా మండలి, మండల కమిటీ, ఆవోపా మరియు దసరా ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఆహ్వాన పత్రికల పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల వివరాలను వెల్లడిస్తూ, పట్టణ ప్రజలందరూ ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు. ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ అనంతరం ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. వివిధ రోజుల్లో భక్తులను ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు విశేషంగా పాల్గొనేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు.

విజయదశమి రోజున ప్రత్యేక ఆకర్షణగా: తాడిపత్రి వందనా అకాడమీ కళాకారులచే నృత్య ప్రదర్శనలు. చీరాల టోన్ బాలాజీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక బాణసంచా వేడుక. కేరళకు చెందిన హరిదాస్ బృందం ఆధ్వర్యంలో కేరళ డ్రమ్స్ వాయిద్య ప్రదర్శన. మహేంద్ర ఆధ్వర్యంలోని పత్తబజన బృందం ప్రదర్శన. వివిధ కళారూపాలు, సంప్రదాయ వాయిద్యాలు, నృత్యాలు, బాణసంచా కాంతులతో విజయదశమి వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నారు. కులమతాలకు అతీతంగా మైదుకూరు పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ దసరా మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ మరియు ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా మండలి, మండల కమిటీ, ఆవోపా, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

కనిగిరి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 8)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసు యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేస్తూ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కనిగిరి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు, పోలీస్ స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, ఎన్నికలకు సంబంధించిన రికార్డులు మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని పరిశీలించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ స్టేషన్‌పై పూర్తి స్థాయి సమాచారాన్ని ముందుగానే సేకరించాలని ఎస్పీ గారు సూచించారు. పోలింగ్ కేంద్రాల భవనం, ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్, భద్రతా పరంగా అనుకూలత వంటి అంశాలను పరిశీలించి పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో పోలింగ్ స్టేషన్లు లేదా గ్రామాల్లో జరిగిన ఘర్షణలు, కేసులు, వివాదాలు మరియు సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను విశ్లేషించి, సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, పాత నేరస్తులు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తుల పై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైన చోట పిఐఆర్‌లు నమోదు చేసి ఎంఆర్ఓ వద్ద హాజరు పరచి బైండోవర్ చేయించాలని, వారి ప్రవర్తన పై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యు ముద్దాయిల ఆచూకీని గుర్తించి, చట్టపరమైన ప్రక్రియను వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ కేసుల దర్యాప్తును సమీక్షిస్తూ, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామానికి సంబంధించిన శాంతిభద్రతల పరిస్థితిపై కానిస్టేబుళ్ల సహకారంతో ముందస్తు సమాచారాన్ని నిరంతరం సేకరించాలని ఎస్పీ తెలిపారు. గ్రామాల్లోని ముఖ్యమైన వ్యక్తులు, సున్నితమైన ప్రాంతాలు, పాత వివాదాలు, భూవివాదాలు, రాజకీయ పరమైన విభేదాలు తదితర అంశాలపై ముందస్తు సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రివెంటివ్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్య ఏర్పడిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను గుర్తించి నివారించే విధంగా పోలీసింగ్ ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆదేశించారు.

బాలల విద్య, మహిళల హక్కులపై అవగాహన ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 8)



సుప్రీంకోర్టు, హైకోర్టు మార్గదర్శకాలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల విద్య, లింగ సమానత్వం, వరకట్న వేధింపుల నివారణ, మహిళా సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కనిగిరిలో గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి కోర్టు నుంచి పామూరు బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు విద్య అందించడం, బాల్య వివాహాలను అరికట్టడం,బాలల హక్కులను పరిరక్షించడం, లింగ వివక్షను నిర్మూలించడం, వరకట్న వేధింపులను నివారించడం, మహిళలకు సమాన హక్కులు కల్పించడం వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి బి రూపశ్రీ మాట్లాడుతూ బాలబాలికలకు సమానంగా విద్య, అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.వరకట్న వేధింపులు, మహిళల పై హింసకు వ్యతిరేకంగా సమాజం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. చట్టపరమైన సమస్యలు ఎదురైన వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదుల గుమస్తాలు, విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు, పోలీసు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పారా లీగల్ వాలంటీర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

మాతృ మరణాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 8)
జిల్లాలో ఏప్రిల్ నుంచి జూలై వరకు సంభవించిన మాతృ మరణాలపై జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆధ్వర్యంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాతృ మరణాలకు దారితీసిన పరిస్థితులు, కారణాలు, వైద్య సేవల సమయంలో ఎదురైన సమస్యలు, తీసుకున్న చర్యలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనస్సే, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుజన, ఐసీడీఎస్ పీడీ పద్మావతి, డీసీహెచ్ఎస్ నాగభూషణం, అనస్థీషియా వైద్య నిపుణురాలు డాక్టర్ గౌతమి, గైనకాలజిస్ట్ డాక్టర్ వసంత, 108 ప్రతినిధి వెంకటేష్‌తో పాటు మాతృ మరణాలు సంభవించిన మాచవరం, నంద్యాల రోడ్, గిద్దలూరు, యాచారం ప్రాంతాలకు చెందిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మాతృ మరణాలు సంభవించిన ఆసుపత్రులకు సంబంధించిన స్విమ్స్ తిరుపతి, అమిలియో హాస్పిటల్ కర్నూలు, ఎయిమ్స్ మంగళగిరి వైద్యులు కూడా సమీక్షలో పాల్గొని ఆయా కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రతి మాతృ మరణాన్ని కేసు వారీగా పరిశీలిస్తూ, గర్భిణులకు అందిన వైద్య సేవలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న చర్యలు, ఆసుపత్రికి తరలింపు విధానం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా మాతృ మరణాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య, ఆరోగ్య సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేసి గర్భిణుల ఆరోగ్యం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో చర్చించారు.

భవిత కేంద్రంలో చిన్నారులతో ఉల్లాసంగా పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్

ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో మమేకమైన వైనం
యోగక్షేమాలు అడిగి తెలుసుకుని,
ధైర్యం చెప్పిన పోలీస్ అధికారి
మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎస్ఐ పై ప్రశంసల జల్లు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 8)
సమాజంలో అందరితో పాటు ప్రత్యేక ప్రతిభావంతులైన చిన్నారులు కూడా భాగస్వాములే అని, వారి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ నిరూపించారు. గురువారం పొదిలి పట్టణంలోని భవిత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులు, ప్రత్యేక ప్రతిభావంతులైన చిన్నారులతో ఎస్ఐ రాజేష్ ఆప్యాయంగా ముచ్చటించారు. తరగతి గదులను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న విద్యా బోధన, వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు ఆరా తీయడంతో పాటు, వారి ప్రతిభను కొనియాడారు. ఎస్ఐ స్వయంగా తమను పలకరించి, ఆప్యాయంగా మాట్లాడటంతో చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధ అవసరమైన ఈ చిన్నారులకు సేవ చేయడం, వారిలో ఆత్మస్థైర్యం నింపడం ఎంతో ఆత్మసంతృప్తిని ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పిల్లలను ఎంతో ఓపికతో తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఎల్లప్పుడూ పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా కచ్చారు. ఎస్ఐ రాజేష్ మానవతా దృక్పథంతో వ్యవహరించి చిన్నారులతో సమయం గడపడం పట్ల స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో దసరా కానుకగా ఉచిత వస్త్రాలు, సరుకుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 8)
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలోని పలువురు పేద, మధ్యతరగతి ఆర్యవైశ్య కుటుంబాలకు వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు (అమృత కలశం) పంపిణీ చేశారు. దాతల ఉదార సహాయ సహకారాలతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కేబినెట్ కార్యదర్శి (అడ్మిన్) కుప్పం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ గడిచిన 10 నెలలుగా బద్వేల్ పట్టణంలో వాసవి, వనితా క్లబ్ సేవలు ఎంతో విస్తృతంగా, ప్రశంసనీయంగా కొనసాగుతున్నాయని కొనియాడారు. దసరా మహోత్సవం పురస్కరించుకుని దాతల సహకారంతో వేదా మధ్య తరగతి ఆర్యవైశ్యులకు అవసరమైన చీరలు, జాకెట్లు, పంచ, టవలు వితరణతో పాటు వారికి అనేక రకాల నిత్యవసర సరుకులు అమృత కలశం కూడా వితరణ చేయడం సంతోష కరమన్నారు, దాతల సహకారంతో రాబోయే రోజుల్లో కూడా పేద ఆర్యవైశ్యులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఈసి అధికారి కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, జెడ్సీ చింతకుంట్ల ధనలక్ష్మి, చాటకొండు వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చు సుబ్రహ్మణ్యం, వాసవి క్లబ్ ప్రతినిధులు భూఫలం రాఘవేంద్ర, కార్యదర్శి చిందుకూరి వెంకటరమణ, కోశాధికారి బైసాని సుమంత్, అనుములశెట్టి సిద్దయ్య పాల్గొన్నారు. అలాగే వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు చాటకొండు కోటేశ్వరమ్మ, సెక్రటరీ బచ్చు పార్వతి, ట్రెజరర్ చిప్పగిరి వెంకటసుబ్బమ్మతో పాటు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





నరజాముల తాండలో వివాదాస్పద భూముల పై ఆర్డివో తనిఖీ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 8)
పుల్లలచెరువు మండలం నరజాముల తాండలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదంగా ఉన్న భూములపై గురువారం అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి శివ రామిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, ఫారెస్ట్, సర్వే శాఖల అధికారులు గ్రామ పెద్దలతో కలిసి వివాదాస్పద భూములను పరిశీలించారు. భూముల సరిహద్దులు, రికార్డులు, భూమి వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేసినట్లు తెలిసింది. రెవెన్యూ, అటవీ శాఖల పరిధికి సంబంధించి నెలకొన్న వివాదానికి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించడంతో పాటు సర్వే ద్వారా భూముల స్థితిగతులను ఆర్డిఓ తెలుసుకున్నారు. గ్రామ పెద్దల నుంచి కూడా భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సంబంధిత రికార్డులు, సర్వే వివరాలను సమగ్రంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలతో నరజాముల తాండలో చాలాకాలంగా కొనసాగుతున్న భూ వివాదానికి పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నలగాటి మల్లిఖార్జున నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ జట్టుకు ఘనంగా వీడ్కోలు

నూజివీడు అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొననున్న ప్రకాశం జిల్లా జట్టు






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 8)
ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ జట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని కరేడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ నల్లూరి సుబ్బారావు, చైర్మన్ చంద్రమోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ కుర్రా భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ సిరిగిరి రంగారావు, సెక్రటరీ వై. పూర్ణచంద్రరావు, ట్రెజరర్ దాసరి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై సీనయ్యలు హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ నల్లూరి సుబ్బారావు క్రీడాకారులకు క్రీడా దుస్తులను బహుకరించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి తమ శుభాకాంక్షలు తెలిపారు. కరేడు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కూడా కార్యక్రమంలో పాల్గొని జిల్లా జట్టు సభ్యులకు ప్రోత్సాహం అందించారు. శిక్షణ శిబిరానికి ఆర్థిక సహాయం అందించిన సుంకర చెంచురామిరెడ్డి, మెట్టా శ్రీనివాసరావు, నెలటూరి ఆదాంలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు. ఈ నెల 10, 11, 12 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా నూజివీడులో జరగనున్న అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు పాల్గొననుందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ, క్రీడాకారులు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించి ప్రకాశం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రకాశం జిల్లాలో ఎలక్ట్రిక్ వెహికల్ డ్రోన్ టెక్నాలజీస్ పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)
ప్రకాశం జిల్లా యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు వారిని సిద్ధం చేయాలనే లక్ష్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ఒంగోలు ఏపిఎస్-ఎస్‌డిసి, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్, సెంటూరియన్ యూనివర్సిటీ సహకారంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్, డ్రోన్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథులుగా పాల్గొని సెంటర్‌ను ప్రారంభించారు. సెంటూరియన్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్, డ్రోన్ టెక్నాలజీ శిక్షణా సదుపాయాలు, ప్రాక్టికల్ ట్రైనింగ్ పరికరాలు, డెమోన్స్ట్రేషన్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత అందుకు అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈవి రంగంలో సాంకేతిక



పరిజ్ఞానాన్ని, ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇటువంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ యువతకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందిన యువత స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించుకునే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సెంచురియన్ యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు హ్యాండ్స్-ఆన్ ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణ అనంతరం అర్హత కలిగిన యువతకు ఉపాధి మరియు ప్లేస్‌మెంట్ అవకాశాలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా యువతకు ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ, సర్వీసింగ్, ఆధునిక ఆటోమొబైల్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ ఆపరేషన్స్, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాల్లో శిక్షణకు అవకాశాలు కల్పించనున్నారు. యువతను భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంతో పాటు ఉపాధి, స్వయం ఉపాధి, ప్లేస్‌మెంట్ అవకాశాలకు మార్గం సుగమం చేయడమే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, శిక్షకులు, ఏపిఎస్ఎస్‌డిసి అధికారులు, స్కిల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ప్రభుత్వ ఐటిఐ కళాశాల అధికారులు, సెంచురియన్ యూనివర్సిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నేటి నైపుణ్య శిక్షణే రేపటి ప్రకాశం యువతకు బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు అధికారులు తెలిపారు.





